విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, ఫిబ్రవరి 2025

# అర్హులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

**విశాలాంధ్ర - డోన్ :** ఇళ్ల స్థలాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక డోన్ పట్టణంలో మున్సిపల్ ఆఫీసు నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మంగళవారం వ్యక్తిగత అర్జీలు డోన్ తహశీల్దార్‌కు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల కంటే ముందు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు అర్హులైన అందరికీ ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ మేరకు క్యాబినెట్లో తీర్మానం చేసి జీవో జారీ చేయడం జరిగిందని ఆ ఆదేశాలను వెంటనే అమలయ్యేలా

మార్గదర్శకాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్‌లో అప్పటి జగన్మోహన్ రెడ్డి ఒక సెంటు స్థలం కొండ ప్రాంతాల్లో వాగుల్లో వంకల్లో స్మశానంలో ఇచ్చి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని అట్లకాకుండా మేం అధికారంలోకి వస్తే నివాస యోగ్యమైన ప్రాంతాల్లో2 సెంటు స్థలాలు ఇస్తామని అది కూడా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు కేటాయిస్తామని చెప్పారని ఆ హామీ నెరవేరిస్తే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని వారన్నారు. డోన్ ప్రాంతంలో వందల కోట్ల రూపాయలతో గతంలో అభివృద్ధి చేసిన పేద ప్రజలను నిర్లక్ష్యం చేసినందునే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ప్రజలు ఇంటికి సాగనంపారని వారు గుర్తు చేశారు పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారికి అండగా ఉండి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు, మండల పట్టణ సహాయ కార్యదర్శులు ఎస్.హుస్సేన్ పీరా, ఎస్‌కె రామమోహన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్, చేతివృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, పృథ్వి కుమార్, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్, ఏపీ మహిళా సమాఖ్య మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీదేవి, అమృత రెడ్డి, ఉపాధ్యక్షురాలు ప్రమీళ, షబానా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మాధవి, సీరిన్‌తోపాటు సుమారు వెయ్యి మంది అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేయాలి : సీపీఐ

**విశాలాంధ్ర - బనగానపల్లె:** ఇల్లులేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బనగానపల్లె పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయంలో

జరిగిందన్నారు. ప్రభుత్వం స్థలాలు ఇచ్చేందుకు సానుకూలంగా ఉందని, నివాసయోగ్యమైన స్థలంలో పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎ.సుబ్బారెడ్డి, చేతివృత్తి

తహశీల్దార్ బి.నారాయణ రెడ్డికి అర్జీ సమర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఏ ఒక్కరికి పథకాలు ఇవ్వలేదని, ప్రతిపక్షంలో ఉన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నిరుపేదలకు తమ ప్రభుత్వం వస్తే ఇంటి స్థలాలు సొంతంగా ఇస్తానని మాట ఇచ్చారని, మరి నేడు టీడీపీ రావడం దారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు శివ నాగయ్య, ఆవుల సుదర్శన్, గోస్పాడు మండలం కళాకారుడు గోకారి, రైతు సంఘము నాయకులు ఇమామ్‌లు, బనగానపల్లె సీపీఐ మహిళా మండలి సభ్యులు ఆవుల వెంకట లక్ష్మి, చంద్రకళ, దేవి శాంతి గంగాదేవి, నరసమ్మ, సీపీఐ నాయకులు సుబ్రహ్మణ్యం, పైలెట్ సుబ్బరాయుడు, గంగన్న ,శేఖర్ ఇల్లు లేని నిరుపేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోండి

**విశాలాంధ్ర-డోన్ :** 2025-26 విద్యా సంవత్సరమునకు సంబంధించిన ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని డోన్ పట్టణ సమీపంలో ఉన్న అంబేడ్కర్ గురుకుల బాలికల విద్యాలయం ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ఎ.ఆర్.సుస్మిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025 - 26 విద్యా సంవత్సరాలనుగాను 5వ తరగతి (ఇంగ్లీష్ మాధ్యమం) మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశమునకు వచ్చే నెల 6వ తేదీ వరకు బాలికలు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయన్నారు. తల్లిదండ్రులు గమనించి, ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

## డ్రైనేజీ కాల్వకు ప్రహరిని నిర్మించండి : సీపీఐ

**విశాలాంధ్ర - నందికొట్కూరు :** పట్టణంలోని కేజీ రోడ్డు ప్రక్కనే శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ కాలు

వకు ప్రహరీని నిర్మించాలని సిపిఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు మున్సిపల్ అధికారులను కోరారు సోమవారం సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదకరంగా డ్రైనేజీపై ఉన్న ప్రహరీ గోడను పరిశీలించారు. వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో, వాహనాలు తిరిగే రద్దీగా ఉండే ప్రదేశమని కాలువకు ప్రహరి లేకపోవడం వల్ల వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పెనుప్రమాదం చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోవడం జరుగుతు ఒదన్నారు. ఈ రహదారిలో ప్రభుత్వ హాస్పిటల్‌కి, శ్రీనంది కాలేజి, కొత్త బస్టాండ్‌లకు అధిక సంఖ్యలో వాహనాలు తిరుగు తుంటాయని, వాహనదారులకు, ప్రజలకు ప్రమాదంగా మారిన డ్రైనేజీ కాల్వకు ప్రహరినీ నిర్మించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఏఐటీయూసీ నాయకులు సామేలు, సుంకన్న రమణ వెంకటేష్ ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పోటీ పరీక్షలు

**విశాలాంధ్ర - వెలుగోడు:** వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 13న ఉదయం 9:30 గంటలకు ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వెలుగోడు స్టూడెంట్స్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్షలో మెరిట్ వచ్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొనాలని కోరారు.

## గాయకులు ఘంటసాల వర్ధంతి వేడుకలు

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** అమర గాయకులు కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతి వేడుకలు ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా జరిగాయి. మంగళవారం పట్టణంలోని వైపీపీఎం కాలేజీ ఎదురుగా ఆయన చిత్రపటానికి శ్రీ లలిత కళా సమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, ఘంటసాల అభిమానులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఘంటసాల అభిమానులకు ఆయన పాడిన పాటలను మైకు ద్వారా వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ పుల్లయ్య, లక్ష్మిరెడ్డి, సాంబశివుడు, ప్రసాదు, నాగరాజు, వివేకానంద ప్రసాదు, సుదర్శనం, చంద్రయ్య, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు, రామ సుబ్బారెడ్డి, రామాచారి, నాగేశ్వరుడు పాల్గొన్నారు.

## బోరుబావి మరమ్మత్తులు పూర్తి : సర్పంచ్

**విశాలాంధ్ర - శిరివెళ్ల :** మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం మహాదేవ పురంలో బోరు బావికి మరమ్మత్తులు పూర్తి చేసినట్లు సర్పంచ్

పెద్ది రమణయ్య తెలిపారు. గత రెండు రోజుల నుండి బోరు బావిలో ఉన్నటువంటి విద్యుత్ మోటార్ పనిచేయకపోవడంతో వాటి స్థానంలో నూతన మోటార్ ను ఏర్పాటు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. నీటి వసతి గురించి గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో స్పందించి మరమ్మతులు చేసి, కాలనీ ప్రజలకు నీటిని అందించామని సర్పంచ్ పెద్ది రమణయ్య తెలిపారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర - నంద్యాల అర్బన్:** రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని

నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలంలోని భీమవరం, పులిమద్ది గ్రామాల్లో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని అందువల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

## రాంకో దుమ్ముతో నష్టపోయిన రైతులకు త్వరగా న్యాయం చేయండి

**విశాలాంధ్ర కొలిమిగుండ్ల:** రాంకో కాలుష్యం కారణంగా పంటలు సాగు చేసి నష్టపోయిన తమకు త్వరితగతిన న్యాయం చేయాలని తహశీల్దార్ బాలిఈశ్వర్ రెడ్డిని రైతులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు బాధిత రైతులు తహశీల్దార్ బాలిశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలవటాల, కొలిమిగుండ్ల తదితర గ్రామాల రైతులు మాట్లాడుతూ కలవటాల గ్రామ పరిధిలోని రాంకో సిమెంట్ పరిశ్రమ వలన సాగు చేసిన పంటలను

నష్టపోతున్నామన్నారు. రాంకో నుండి వెలువడుతున్న దుమ్ము కూలి కాలుష్యంతో పరిశ్రమ చుట్టుపక్కల సాగు చేస్తున్న పంటల దిగుబడి తగ్గిపోతుందన్నారు. దీంతో సాగు పెట్టుబడి కూడా రాక నష్టపోయి అప్పుల పాలు అవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల కిందట రాంకో పంటలు నష్టపోతున్నామంటూ జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని, వారు కమిటీ వేశారని తెలిపారు. కమిటీ నివేదిక అధికారులకు పంపి తమకు వీలైనంత త్వరగా న్యాయం చేయాలని కోరారు. బాధిత రైతులు జి.నాగేశ్వర్ రెడ్డి, ఎల్‌ఐసి పుల్లయ్య, వేణుగోపాల్ రెడ్డి, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో జాప్యం వద్దు : ఎమ్మెల్యే కోట్ల

**విశాలాంధ్ర-డోన్ :** అభివృద్ధి పనుల్లో అధికారులు జాప్యం వహించవద్దని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో నియోజకవర్గ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం

గా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. నీటి కొరతకు సంబంధించి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని స్పష్టంగా తెలిపారు. ఫారెస్ట్, రెవెన్యూ, హైవే అథారిటీస్, మెగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పైప్‌లైన్ పనులను వేగంగా పూర్తిచేసి, మార్చి మొదటి వారంలో నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరిగితే అంగీకరించబోమని, ఎవరూ దానికి కారణాలు చెప్పరాదని హెచ్చరించారు. పనులపై ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందించడంలో సమన్వయ లోపం పేరుతో సమర్థనలు చెప్పినా అంగీకరించమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, మెగా ఇంజినీరింగ్, ఎన్‌హెచ్ 340బీ, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి వచ్చే వేసవికాలంలో నీటి సమస్యలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**విశాలాంధ్ర - చాగలమర్రి :** గ్రామాల్లో ప్రజలు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు సమీపంలోని బర్డ్స్ క్యాంపస్

ను మంగళవారం ఆయన స్థానిక వైద్య సిబ్బందితో కలసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బర్డ్స్ క్యాంపస్లో ఆయాగా పని చేస్తున్న పెద్దక్కనే మహిళకు డెంగీ వ్యాధి సోకిందన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి కడప జిల్లా యర్రగుంట్లలో నివాసం ఉంటుందని నిర్ధారించుకుని కడప జిల్లా మలేరియా అధికారికి సమాచారం ఇచ్చామన్నారు. బర్డ్స్ క్యాంపస్ పరిధిలోని ఇళ్లలో పైరత్రమ్ పిచికారీ చేయించారు. ఇళ్ల మధ్యలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి అదే ద్రావణం చల్లించారు. ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం సుభాషిణి పాల్గొన్నారు.

## ఉచిత డిగ్రీ విద్యను సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - శిరివెళ్ల:** మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లభిస్తున్న ఉచిత విద్యను స్థానిక గ్రామాలలోని ఇంటర్ చదివే విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి విద్యా ప్రయోగశాల జాబ్ మేళా అవకాశాలను కళాశాల అధ్యాపకులు వివరించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోయి అధిక సమయం వెచ్చించే బదులుగా స్థానికంగా డిగ్రీ విద్యను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. దీపగుంట్ల, శిరివెళ్ల యర్రగుంట్ల తదితర గ్రామాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు సుమారు 200 మంది ఓపెన్ డే కార్యక్రమానికి హాజరయ్యారని రాబోయే 2025-26 విద్యా సంవత్సరంలో జీటీఆర్ఎం డిగ్రీ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు.

## కష్టపడి చదివి ఉన్నత విద్యావంతులు కావాలి

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** విద్యార్థులందరూ క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత విద్యావంతులు కావాలని రిటైర్డ్ ఐ జి మహ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం మండలంలోని కొలిమిగుండ్ల, పెట్నికోట జడ్పీ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా పాఠశాలలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చున్నారు. గురువుల బోధనలను శ్రద్ధగా వింటూ క్రమ పద్ధతిలో చదవాలన్నారు. అభ్యసన పై ఆసక్తి పెంచుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఎప్పటికప్పుడు విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. పరీక్షల సమయంలో అసలు ఒత్తిడికి గురి కావద్దనితెలిపారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటాడని వాటిలో ప్రతిభ కనబరచాలన్నారు. సెల్ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ గుప్తా, ఉపాధ్యాయులు కేవీ రమణయ్య, చంద్రశేఖర్, మద్దిలేటి, భాస్కర్ రెడ్డి, సుందర రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య తప్పని సరి - ఏవో

**విశాలాంధ్రబీ-బేతంచెర్ల :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఏ ఇతర పథకాలు వర్తించాలన్నా ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ మంగళవారం గూటు పల్లె రైతు సేవ కేంద్రంలో జరిగిన రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ప్రసంగించారు. దీనికి సంబంధించి రైతు సేవ కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు ఈ ప్రక్రియను మొదలు పెట్టారని, ప్రతి రైతు రైతు సేవ కేంద్రాల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్‌లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని విశిష్ట సంఖ్య పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ రాజు నాయక్, ఎంపీఈవో బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డల ఇంటి ఇంటి కల సాకారం : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - పాణ్యం:** ఎన్నో సంవత్సరాలుగా గూడు లేక తల్లడిల్లుతున్న అడవి బిడ్డలకు కూటమి ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చింది. దీంతో అడవి బిడ్డలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఇందిరా చెంచు కాలనీలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ అభియాన్ ప్రభుత్వ పథకం కింద 167 మందికి గృహ నిర్మాణము మంజూరు చేయడం జరిగింది. మంగళవారం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఇంటి నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనుల ఇంటి నిర్మాణాలకు ఒక్కొక్క ఇంటికి రెండు లక్షల 39 వేల రూపాయలు మంజూరు చేసిందన్నారు. కాలనీలో 167 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల 99 లక్షల రూపాయలను ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.పొదుపు సంఘాల ద్వారా రుణాలు తీసుకొని ఇంటి నిర్మా ణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఇంకా 123 మందికి ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వానికి ప్రపోజల్ పంపడం జరుగుతుందన్నారు.గిరిజనులు పిల్లల బాధ్యతను తీసుకొని బడికి పంపి ఉన్నత చదువులు చదివించుకుని జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలన్నారు. గిరిజన మహిళలకు పొదుపు సంఘాల ద్వారా బుట్టల అల్లికలు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్

ఉచితంగా శిక్షణ ఇచ్చి ఆర్థికంగా స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్, హౌసింగ్ ఏడి వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ మేకల పల్లవి, ఏపీఎం ప్రసాద్, సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు

**విశాలాంధ్ర బ్యూరో - శ్రీశైలం / నంద్యాల:** మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు, పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె. శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. తుమ్మలబైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపురం నుండి కైలాస ద్వారం

వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, షెడ్, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా కోర్ కోర్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రధానంగా నీటి అవసరం ఉంటుందని 2 లీటర్లు, 5 లీటర్ల క్యాన్లలో నీటిని తీసుకువెళ్లేందుకు అటవీ సిబ్బంది అనుమతి ఇస్తున్నారని, తీసుకెళ్లిన పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేసేలా భక్తులకు సూచనలు ఇస్తున్నామన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకువచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం మహాక్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు సోమవారమే మంత్రుల బృందం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసిందని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## గీత కులాల వారికి మద్యం షాపుల లాటరీ

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** ప్రభుత్వం నంద్యాల జిల్లాలో గీత కులాలకు కేటాయించిన 11 మద్యం షాపులకు కలెక్టర్ కార్యాలయంలోని పిసి హాల్ నందు కలెక్టర్ ఆదేశాల మేరకు నంద్యాల డిఆర్ఓ పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి రవి కుమార్ సమక్షంలో లాటరీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక పరిశీలకులుగా అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఫోర్స్మెంట్, కర్నూలు హనుమంతరావు హాజరయ్యారు. ఈ లాటరీ ప్రక్రియలో విజయవంతంగా 11 షాపులకు 11 మందిని ఎంపిక చేయడం జరిగింది. మరో ఇద్దరు రిజర్వుడ్ అభ్యర్థులు ఒక్కొక షాపుకు ఎంపిక చేశారు. విజయవంతమైన అప్లికేంట్స్ కి ప్రొవిజనల్ లైసెన్స్ అక్కడే జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఇవ్వడం జరిగింది.

## బీసీ రుణాలు అర్హులకే ఇవ్వాలి

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ:** నియోజక వర్గంలో బిసి రుణాలను అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వాలని, అలా కాకుండా అవకతవకలకు పాల్పడితే సంబంధిత బ్యాంకు డీజీఎంలకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి హయాంలో బీసీ రుణాలను 15 వేల మందికి ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో 400 మంది లబ్దిదారులకు బీసీ రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని రామలక్ష్మి కొట్టాల కాలనీలోని అంగన్వాడీ కార్యాలయాన్ని పడగొట్టి ఆ స్థలంను టిడిపి నాయకులు ఆక్రమించారని, టీడీపీ నాయకులకు బిల్డింగులు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఒకవేళ భవనాలు కట్టుకున్న వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని కూల్చి వేయడం జరుగుతుందని ప్రభుత్వ స్థలాలను దుర్వినియోగం చేసే చర్యలను తాము ప్రోత్సహించమన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన శాంతినికేతన్ విద్యా సంస్థల విద్యార్థులు

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** ఈనెల 9న ఆళ్లగడ్డ యందు నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల యందు నంద్యాల శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించి ఈనెల 21, 22, 23 తారీకుల యందు తిరుపతి జిల్లా చంద్రగిరిలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యందు విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ముదావహం అన్నారు. తమ విద్యార్థులు ఎలాంటి రాష్ట్ర స్థాయి పోటీలకు మాత్రమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇలాంటి క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ విషయంలో ఎంతో సహాయ పడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ్యారెడ్డి, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 18న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**విశాలాంధ్ర - చాగలమర్రి:** మండలంలోని ముదురాళ్లపల్లె గ్రామంలో వెలసిన గణపతి, వీరభద్రస్వామి, ఆంజనేయస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వస్వామి, సాయిబాబా స్వామి ఆలయాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 18న రాష్ట్రస్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వాటికి ప్రథమ బహుమతి ప్లైన్(125 సీసీ) ద్విచక్రవాహనం చక్రంబీడీ షబ్బీర్ , ద్వితీయ బహుమతి ప్లైన్ (100 సీసీ)ద్విచక్రవాహనం ముదురాళ్ళపల్లెకు చెందిన మోహన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, మూడవ బహుమతి రూ.40వేలు కేఎంఆర్ ట్రేడర్స్ రఫి, నాల్గవ బహుమతి రూ.30వేలు మదిరేపల్లె వెంకట మోహనరెడ్డి, ఐదో బహుమతి రూ.20వేలు సూర్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ ప్రొద్దుటూరు, ఆరవ బహుమతి రూ. 15 వేలు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి,ఏడవ బహుమతి గ్రోమోర్ రఫి అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొని, బహుమతి పొందని ప్రతి జతకు ప్రోత్సాహక బహుమతిగా రూ.5వేలు అందజేస్తామని వివరించారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన విజ్ఞాన్ కాలేజీ విద్యార్థులు

**విశాలాంధ్ర - నందికొట్కూరు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఓపెన్ డే సందర్భంగా కళాశాల ఆహ్వానం మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం డిగ్రీ కళాశాలకు విచ్చేసి కంప్యూటర్ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, జేకేసీ ల్యాబ్, స్కిల్ హబ్ సెంటర్, లైబ్రరీ, న్యూ సెమినార్ హాల్, ఓల్డ్ సెమినార్ హాల్, జిమ్ ,యోగా సెంటర్ ,కళాశాల గ్రౌండ్, ఎన్ఎస్ఎస్ ఆఫీస్ ,వివిధ శాఖల గదులను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.పరిమళ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలను వివరించి డిగ్రీలో చేరడానికి సరియైన అవకాశాలు, నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో కలిగిన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఈ కళాశాల ప్రత్యేకత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన పరిజ్ఞానంతో పాటు వివిధ ఉద్యోగ అవకాశాలు పొందినందుకు సరియైన వేదిక ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలయని విద్యార్థులకు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, ఫిబ్రవరి 2025

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు

**విశాలాంధ్ర- వెల్దుర్తి:** మండల పరిధిలోని బింగి దొడ్డి, మంగంపల్లి, గ్రామాలలో సోమవారం గ్రామ సమీపంలో రాత్రి అక్రమంగా జేసీబీ లతో ఉపాధి హామీ పని చేయిస్తున్న జేసీబీని సీపీఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీ పనీల ద్వారా చేపించుకోకుండా జెసిబీలతో కూలి పని చేయిస్తూ లక్షల రూపాయలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు బతుకు కోసం గుంటూరు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నా అధికారులు ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకాన్ని పనిచేసినా, చేయకపోయినా మీకు సగం, మాకు సగం అని డబ్బులు పంచుకుంటూ ఉపాధి హామీ పథకాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే అవినీతికి పాల్పడుతున్న అక్రమదారులపై చర్యలు తీసుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిశీలన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.రాజు, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరాపై పటిష్టమైన చర్యలు

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు:** జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ఇందుకు సంబంధించి శాశ్వతంగా ఉండే విధంగా హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించిన డిజైన్ ఎస్పీ నుండి వస్తుందని, ఆ మేరకు హెూర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవోను ఆదేశించారు. పొలాల్లో గంజాయి సాగు పై పూర్తి నిఘాను ఉంచాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పాఠశాలల్లో ఇప్పటి వరకు ఎన్ని అవగాహనా సదస్సులు నిర్వహించారు, ఆర్టీసీ బస్సుల్లో ఎన్ని తనిఖీలు చేశారు నివేదికను అందజేయాలని కలెక్టర్ డీఈవో, ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అదే విధంగా సంబంధిత శాఖ అధికారులు అందరూ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగుపై నిఘా ఉంచాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. నగరంలోని బంగారు పేట నివాసులకు జీవనోపాధి మార్గాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్, బిసి సంక్షేమం, పోలీస్, డిఆర్‌డిఏ అధికారులు ఈ అంశంపై వారితో మాట్లాడి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల కల్పనపై చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి కల్పన, ఫ్యాక్టరీ ల్లో ఉద్యోగాల కల్పన తదితర మార్గాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం, సరఫరాపై పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి ఈగల్స్ అనే విభాగాన్ని చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని కళాశాలలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కోఆర్డినేటర్స్‌గా నియమించడంతో పాటు ప్రతి పాఠశాలకు ఒక పోలీసు ను కోఆర్డినేటర్ గా నియమిస్తున్నామన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు తరచూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు, రైళ్ళ ద్వారా రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

సీపీఐ ఆధ్వర్యంలో నగరంలో రెండో భూ పోరాటం మొదలు పెట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా భూ పోరాట స్థలంలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, మహేష్, నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, ఈశ్వర్, అన్వర్, నాగరాజు, దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి కుమార్, రాజా, మహేష్, అశోక్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుడి మృతి, పార్టీకి తీరనిలోటు

**విశాలాంధ్రు- హెూళగుంద:** మండల కేంద్రంలో వైసీపీ యువ నాయకుడు గడిగే బసవరాజు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారని ఆయన మృతితో పాటికి తీరని లోటు జరిగిందని ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు బి.శ్రీరాములు అన్నారు. మృతుడు బసవరాజు ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని వైసీపీ అభ్యర్థుల విజయానికి ఎంతో కష్టపడ్డారని కొని యా డారు. మృతుడి పార్థీవ దేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బసవరాజు మృతి పట్ల భార్య, పిల్లలు, బంధుమి త్రులు కన్నీరు మున్నీరుగవిడ్చారు. మృతుడి కుటుంబానికి వైసీపీ ఎల్లప్పుడు అండదండగా ఉంటుందని వైసీపీ నాయకుడు శ్రీరాములు అన్నారు.

## స్మశాన వాటికలో కంపచెట్లు తొలగింపు

**విశాలాంధ్ర-గూడూరు:** గూడూరు పట్టణంలోని ముస్లిం స్మశాన వాటికలో పేరుకుపోయిన ముళ్ళ చెట్లను ప్రొక్లైన్ల సహాయంతో టిడిపి నేతలు తొలగించారు. మంగళవారం ముస్లిం మైనారిటీ నేత మన్సూర్ పనులను ప్రారంభించగా టీడీపీ పట్టణ కన్వీనర్ కడియాల గజేంద్ర గోపాల్ నాయుడు, నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కె.రామాంజనేయులు, పొలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని విష్ణువర్ధన్ రెడ్డి కంపచెట్ల తొలగింపుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ వాల్మీకి అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యులు పుట్టపాశం రామాంజనేయులు,చికెన్ వహీద్ బాష, యూనుస్, బండి ఆనంద్ సాహెబ్ తదితరులు ఉన్నారు.

## స్థల పరిశీలన

**విశాలాంధ్ర – సి.బెళగల్:** చెత్త నుండి సంపద తయారీ కేంద్రం కొరకు మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ, తహశీల్దార్ పురుషోత్తం స్థలాన్ని పరిశీలించారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం కొరకు తహశీల్దార్ పురుషోత్తంతో కలిసి ఆమె స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వీఆర్వో శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు. అనంతరం సంఘాల గ్రామంలోని సచివాలయాన్ని ఆమె పరిశీలించి కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించి మాటాడుతూ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె సచివాలయ సిబ్బందికి సూచించారు.

## సాయి మెగా మల్టీ హాస్పిటల్ తనిఖీ

**విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల:** కర్నూలు పట్టణంలోని సాయి మేగా మల్టీ స్పెసాలిటి హాస్పిటల్లో మంగళవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతికళ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్, స్కానింగ్ కేంద్రం నందలి రికార్డ్స్, రిపోర్ట్సులను తనిఖీ చేసి పరిశీలించమన్నారు. జిల్లాలోని హాస్పిటల్, స్కానింగ్ కేంద్రాల యాజమాన్యం రికార్డ్స్ రిపోర్ట్స్ లను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, వైద్యుల అర్హతా సర్టిఫికేట్లు డిస్ప్లే చేయాలని మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అట్లులేని యెడల ఏపీఎంసీ, పిసి, పిఎన్‌డిటి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని ఆమె తెలిపారు. హాస్పిటల్, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ కొరకు అన్ని అర్హతా ప్రమాణాల ప్రకారం దరఖాస్తు చేయవలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎంఓ శ్రీనివాసులు శెట్టి, ఆరోగ్య విద్యాబోధకురాలు పద్మావతి పాల్గొన్నారు.

## లేబర్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

**విశాలాంధ్ర-చిప్పగిరి:** రోజువారి కూలీలు ఈ శ్రమ్ కార్డులను చేయించుకోవడం వల్ల ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని లేబర్ అధికారిని కనక లక్ష్మీ, మండల అభివృద్ధి అధికారి అల్లా ప్రకాష్ తెలిపారు. మంగళవారం చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి కూలీలు, హమాలీలకు ఈ శ్రమ కార్డులను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 110 లేబర్ కార్డు చేయించుకోవడం వల్ల ఐదు సంవత్సరాల పాటు సాధారణ ప్రమాద బీమా లతోపాటు, వారికి ప్రభుత్వం ద్వారా ప్రయోజనాలు సమకూరుతాయని వివరించారు. ఉద్యోగస్తుల తప్ప ప్రతి ఒక్కరూ ఈ కార్డును చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి యుఆర్‌డిఓ బాలన్న, పంచాయతీ సెక్రెటరీ సులోచన, సిఎస్సి సెంటర్ జీఎం బాష, జగదీష్, వీరాంజనేయులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు:** ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని దళారులు మోసాలు చేస్తున్నారని, మోసపోయిన బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ దృష్టికి తీసుకు వచ్చారు. జిల్లా ప్రజలు, నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా ఉండాలని జిల్లా ఎస్పీ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు. సాఫ్ట్ వేర్ జాబ్స్, బ్యాంకులలో ఉద్యోగాలు, సచివాలయాలలో ఉద్యోగాలు, హెూంగార్డ్సు ఉద్యోగాలు, కోర్టు, ఫుడ్ కార్పోరేషన్‌లో ఉద్యోగాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు.

## దోమల బెడదను నివారించండి

**విశాలాంధ్రు- హెూళగుంద:** మండలంలోని ఎల్లార్తిలో దోమల బెడదను నివారించాలంటే కురువ బంధప్ప ఎమ్పీడీఓ విజయ లలితకు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయని డ్రైనేజీలో మురికి నీరు ఎక్కువ నిల్వ ఉండడం వల్ల దోమలు ఎక్కువయ్యాయని అన్నారు. వెంటనే దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

## 22న కడపలో రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టుల మహాసభ

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు :** ఈ నెల 22న కడపలో రాయలసీమ జిల్లాలు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి నీటిపారుదల ప్రాజెక్టులన్ని సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టుల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరై జయప్రదం చేయాలన్నారు. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. గాలేరు నగరి ప్రాజెక్ట్, గండికోట ప్రాజెక్టు, వెలుగొండ ప్రాజెక్టు, పెండింగ్‌లో ఉన్నాయి రాయలసీమ జిల్లాలకు నీరు అందించే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు వెడల్పు పనులు ప్రారంభి ంచలని తెలిపారు. ఈ ప్రాజెక్టు అన్ని పూర్తి అయితే రాయలసీమ జిల్లాలు, ప్రకాశం నెల్లూరు జిల్లాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. రైతు ఆత్మహత్యలు పెరిగాపోయాయని ఆత్మహత్యలు అరికట్టాలంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న కడపలో జరిగే నీటి ప్రాజెక్టుల మహాసభకు రైతులు, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**విశాలాంధ్ర – సి.బెళగల్:** ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మంగళ వారం ఉదయాన్నే పోలకల్ గ్రామానికి చెందిన గుండ్రేవుల పెద్ద సోమన్న పెద్దకుమారుడు రంగస్వామితో కలిసి గద్వాలకు వెళ్లేందుకు చింతలముని, నల్లా రెడ్డి స్వాముల గుడి దగ్గర రోడ్డు పక్కన నిలబడి ఉన్నాడు. ఇసుక రీచ్ నుండి ఇసుక లోడుతో వస్తున్న టిప్పర్ రోడ్డు పక్కన నిలబడి ఉన్న గుండ్రేవుల సోమప్ప 55)ను ఇసుక ఢీకొంది. దీంతో గుండ్రేవుల సోమప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే ఇసుక టిప్పర్ డ్రైవర్ టిప్పర్‌ను వదిలి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న మండల ఎస్సై ఎం.తిమ్మారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించి పెద్ద కొడుకు రంగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## 14న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ:** జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఈనెల 14న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమా వేశం ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ కార్మికులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులిగం మద్దిలేటిలు కోరారు. మంగళ వారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలపై జనరల్ బాడీ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు హాజరవుతారని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్ర శేఖర్, డిప్యూటీ ఖాదర్శి రామాంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబూలాలు, అయ్యరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

## శ్రీశైల భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దు

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు:** అటవీ మార్గం గుండా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మత్తు అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా అటవీశాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి, మిగిలిన రెండు మాసాల్లో అమలువరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆశాఖ స్పెషల్ సిఎస్‌జి అనంతరాము ప్రజెంటేషన్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీ మార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీశాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీలులేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేవరకు పోరాటం

**విశాలాంధ్ర – ఆదోని క్రైం:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా పట్టణంలో రెండు సెంట్లు, గ్రామా లలో మూడు సెంట్లు, ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇంటి స్థలాలు లేని లబ్దిదారులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు బసాపురం గోపాల్ మాట్లాడారు. ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు టీ.వీరేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు ఏ విజయ్ లక్ష్మీనారాయణ కుమారస్వామి ప్రజా సంఘాల నాయకులు వెంకన్న వైటి భీమేష్ షేక్షావలి, ఏఐవైఎఫ్ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు బస్సాపురం లింగప్ప, అంజిత్ గౌడ్, రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి, శ్రీకాంత్, సిపిఐ నాయకులు సోమన్న, చాంద్ బాష, శ్రీనివాసులు, బుజ్జి నల్లన్న, హనుమప్ప పాల్గొన్నారు.

## కౌలు రైతును ఆదుకోవాలి : ఏపీ రైతు సంఘం

**విశాలాంధ్ర-నందవరం :** ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, కౌలు రైతు సంఘం కార్యదర్శి శాంతన్నలు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కార దిశగా ప్రభుత్వం అధికారులు, బ్యాంక్ అధికారులు పని చేయాలన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు, పెట్టుబడి సాయం, పంటల భీమా కానీ ఇచ్చింది లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ద ప్రాతిపదికన కౌలు రైతులకు రక్షణగా సమగ్ర చట్టం చేసి, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. నరసయ్య, లక్ష్మన్న, పాల్గొన్నారు.

## ఆ ప్రచారంలో నిజం లేదు : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర – మంత్రాలయం:** తాను ఎప్పటికీ వైసీపీలోనే ఉంటామని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తానని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తిగత సమస్యల వల్ల పార్టీ కార్యక్రమాలకు కొంత దూరంగా ఉన్నానని, పార్టీ మారే ఆలోచన లేదన్నారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు, మండల నాయకులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సమయంలో పార్టీ లోకి చేరిన ఎప్పటికీ వైఎస్ కుటుంబం వెంటే ఉంటామని, వైసీపీ హయాంలో మంత్రి పదవి వద్దు అనుకుని, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకుని వచ్చాన్నారు.

## కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్‌కు సన్మానం

**విశాలాంధ్ర – నందవరం :** మండలంలోని హాలహార్వి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జి.మణికుమార్, ఎం.కిష్టప్ప, ఎం.ఆనంద్, ఎం.ఎర్రన్న, జి.ఏసేపు, జి.ప్రభాకర్, జి.ఇమ్మానుయేలు, ఎం.జయన్న తదితరులు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ బండా నరసప్పకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసినందుకు గాను కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవి ఇచ్చారన్నారు.

## పాఠశాలలు బలోపేతానికి కీలక నిర్ణయం

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ :** క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలు బలోపేతమైనందుకు ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా మన జిల్లాలో క్లస్టర్ పునర్నిర్మాణం నిమిత్తం జిల్లా వ్యాప్తంగా తగు చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ ఓ ప్రకటన తెలిపారు. మూడో శనివారం మధ్యాహ్నం 1 నుండి 5 గంటల వరకు క్లస్టర్ సమావేశం నిర్వహించాలని తెలిపారు. క్లస్టర్ సమావేశము నిర్వహించే సందర్భంలో ఏ సబ్జె క్టుగా సబ్జెక్టు గదులను కేటాయించి, అందులో ఐఎఫ్‌టిలు, విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యము అవాంతరాలు లేకుండా చూడాలన్నారు.

## స్మశాన వాటికను పరిశీలించిన సబ్ కలెక్టర్

**విశాలాంధ్ర – మంత్రాలయం:** మండలంలోని చెట్లపల్లి గ్రామంలో ఇంటి చుట్టూ స్మశానాలు ఉన్నాయని దళితులు కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేశారు. చెట్నాపల్లి గ్రామస్తులు కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సమస్య హిందువులు, దళితుల మధ్య వివాదం ఏర్పడడంతో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ స్థలాన్ని పరిశీలించి, నివేదికను తయారుచేసి న్యాయం చేస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా ఉండాలని సూచించారు. వీరివెంట తహశీల్దార్ రవి, డీఎస్పీ ఉపేంద్ర బాబు, సిఐ రాము, సిఐ మంజునాథ్, ఎస్సై శివాంజల్ ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా ప్రమీల

**విశాలాంధ్ర- చిప్పగిరి:** మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ప్రమీలను నియమించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంనందు మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నంచర్ల పంచాయతీ కార్యదర్శి టి.సురేంద్రను చిప్పగిరి ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారని, పరిపాలన సౌలభ్యం కొరకు బంటనహాళ్ పంచాయతీ కార్యదర్శు ప్రమీలకు చిప్పగిరి పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు.

## పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర – ఓర్వకల్లు : మండలంలోని ఉయ్యాలవాడ గ్రామం నందు పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖ తరపున ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్ 2024-25 లో భాగంగా మామిడి పంటలో పూత దశలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సీనియర్ శాస్త్రవేత్తలు ఠాగూర్ నాయక్, జిల్లా ఉద్యాన అధికారి రామాంజనేయులు వివరించారు. ఈ కార్యక్రమం రైతులు, ఉద్యాన అధికారి వి.అనుష, రైతు సేవ సిబ్బంది ఎ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

**విశాలాంధ్ర – పెద్దకడబూరు :** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యాధికారి పై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఆ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యాధికారి తాహీర్‌వలి విధులకు సమయపాలన పాటించకుండా, ఇష్టానుసారంగా వస్తున్నారని ఆరోపించారు. రోగులను సరిగా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆసుపత్రిలో డాక్టర్ ఉన్నా ఏఎన్ం, జీఎన్‌ఎంలతో వైద్యం చేయిస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, డిఎంహెచ్‌ఓ స్పందించి డాక్టర్‌పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. మండలంలో ముప్పై పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని గతంలో చాలా సార్లు ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మండలానికి 26 గ్రామాలు ఉన్నాయని, అన్నిటికీ ఇదే ఆసుపత్రి ఉందని, జనభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున ఆసుపత్రిలో పడకలు సరిపోవడం లేదన్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని వెంటనే ముప్పై పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, నాయకులు తిక్కన్న, ఇర్ఫాన్ పటేల్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు ఆరోగ్యానికి ఆదర్శం

**విశాలాంధ్ర – ఆదోని రూరల్:** గ్రామాలు ఆరోగ్యానికి ఆదర్శమని టిడిపి రాష్ట్ర కార్యవర్గాహక కార్యదర్శి, మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదికృష్ణమ్మ అన్నారు. మంగళ వారం మండలంలోని నాగనాథనహళ్లి గ్రామంలో గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి బస్టాండు, డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచారు. గుడిసె కృష్ణమ్మ నేరుగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో పాల్గొని చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని తొలగించి, డ్రైనేజీలను శుభ్రపరిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల చుట్టూ పచ్చదనంతో విరజిల్లుతు ఎంతో ఆనంద దాయకంగా ప్రజల జీవనం గడుపుతున్నారని ఆమె అన్నారు. గ్రామాల్లో పురవీధులు డ్రైనేజీ వ్యవస్థను గత ప్రభుత్వంలో శుభ్రపరచకుండా నిర్లక్ష్యానికి గురి చేయడం జరిగిందని గుర్తు చేశారు. డ్రైనేజీలో పూర్తి స్థాయిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగనీరు నిలువ ఉండి దోమలు ప్రబలి పందులు, కుక్కల స్వైర విహారంతో ప్రజలు తరచుగా అనారోగ్యాల పాలవుతున్న గత పాలకులు పట్టినట్లు వ్యవహ రించడం సిగ్గుచేటు అన్నారు. సర్పంచ్ వరదప్ప, మాజీ జెడ్పిటిసి సభ్యుడు రామ్ భీం నాయుడు,మాజీ ఎంపీపీ మురళి, మాజీ ఎంపీటీసీ తిమ్మారెడ్డి, రవి,ముఖన్న, ఓంకార్,సాదిక్ వలి, బాబురావు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్**

కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 47/2024
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి,
డిస్ప్యూటెంట్ వర్సెస్
పి.విశ్వనాథన్ మరియు 2 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి ముగ్గురికి నోటీసులు
1). పి. విశ్వనాథన్, తండ్రి పేరు: పి. వెంకటస్వామి, ఇంటి నెం. 86-279-బి సోమప్ప కాలనీ, కల్లూరు, కర్నూలు జిల్లా
2). పి. పద్మజ, తండ్రి పేరు: రామమూర్తి, ఇంటి నెం. 86-279-బి, సోమప్ప కాలనీ, కల్లూరు, కర్నూలు జిల్లా
3). పి.హేమవాహిని, తండ్రి పేరు: పి.వెంకటస్వామి, ఎల్ఐజీ 50-1-133 న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ, కర్నూలు
...... అపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.1,28,349/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 14-2-2025వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా: 14/02/2025
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ కర్నూలు.

# మానవతా కోణంలో ఆలోచించి భద్రతా చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు :** ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబిల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బిఎ ఎస్ఈని ఆదేశించారు. వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతి పాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.. ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లని జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై వీడియోలు రూపొందించి కళాశాలల్లో విద్యార్థులకు ప్రదర్శించి చూపాలని కలెక్టర్ డిటీసీని ఆదేశించారు. యువతకు అవగాహన కల్పించే విధంగా విరివిగా అవగాహనా సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. హిట్ అండ్ రన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు, గ్రిల్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కు సంబంధించి త్వరితగతిన భూసేకరణ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి 6.5 ఎకరాల భూ సేకరణ కి ఎంత ఖర్చు అవుతుందో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సూరత్ హైవే రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ పిడి ని అడిగి తెలుసుకున్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్‌కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎంను ఆదేశించారు. నేషనల్ హైవేల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు తెలిపారు. నేషనల్ హై వేలపై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్‌లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు.

## అంగన్‌వాడీ పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు :** అంగన్వాడి పిల్లలకు సక్రమమైన పోషకాహారాన్ని అందించాలని, వారి వారి వయసుకు తగ్గ పొడవు, బరువు కొలతలు సక్రమముగా తీసుకొని పోషణ ట్రాకర్‌లో ఎక్కించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం ఉదయం వెల్దుర్తి, కోడుమూరు, కర్నూలు ప్రాజెక్టుల అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, సిడిపివోల శిక్షణ కార్యక్రమం ను జాయింట్ కలెక్టర్ బి.నవ్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పిల్లల వయసుకు తగ్గ బరువు, పొడవు లను కొలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ కు చూపించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింత లకు మంచి పోషకాహారాలను అందిస్తోందని కావున మన రాష్ట్ర పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఆ విధంగా అంగన్వాడి సిబ్బంది మొత్తం కృషి చేయాలని ఇందులో ఎలాంటి తప్పులు పొరపాట్లు జరగరాదని ఆదేశించారు. అంగన్వాడి పిల్లల వయసుకు తగిన పొడవు, బరువు సక్రమంగా రికార్డు చేసి పోషణ ట్రాకర్‌లో పొందుపరచాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి సిబ్బంది అందరూ పిల్లల కొలతలు తీసుకొని అవి వారి వయసుకు తగ్గ విధంగా ఉన్నవా లేవా పరీక్షించుకోవాలని ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల తెలియజేయాలని, వారి సూచనలు మేరకు వారికి ఆరోగ్యపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్టులకు చెందిన సిడిపిఓలు వరలక్ష్మమ్మ, అనురాధమ్మ, మద్దమ్మ, బాలమ్మ, నరసమ్మ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సర్వే

**విశాలాంధ్ర – కర్నూలు సీటీ:** ఆరోగ్యం పట్ల అవగాహన లేక సకాలంలో ఆరోగ్య సమస్యలను గుర్తించలేక పోతున్నారు. వ్యాధి ముదిరాక ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారి కోసం ప్రస్తుతం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు సున్నా నుంచి ఆరేళ్లలోపు చిన్నారుల వైకల్యాల గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే చేస్తున్నారు. మంగళవారం లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీ స్కీం కమిటీ మెంబర్, పారా లీగల్ వాలంటీర్ నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఏ. ఎన్.ఎం ఆర్.బుజ్జమ్మ, ఆశా వర్కర్ ఆర్.ప్రశాంతి తదితరులు ఇందిర గాంధీనగర్ 2, ఇల్లూరునగర్, మార్కెట్ యార్డ్ పరిసరాల్లో ప్రచారం, సర్వే చేశారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సమస్యలను చెప్పలేని వయస్సులో ఉన్న చిన్నారులలో వారి వైకల్యాలని గుర్తించడంపై తల్లిదండ్రులకు ప్లకార్డులు, పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## సురక్షిత మాతృత్వ అభియాన్ సంచార చికిత్స కార్యక్రమం

**విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల:** కర్నూలు మండలం గార్గేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ సంచార చికిత్స కార్యక్రమమును జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 9 వ తేదిన ఉచితంగా షుగర్, హెచ్ఐవి, వీడిఆర్ఎల్, బ్లడ్ గ్రూపింగ్,హిమో గ్లోబిన్ తదితర పరిక్షలు చేస్తారని తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు క్రమం తప్పకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలను ప్రారంభ దశలోనే గుర్తించి వారు ప్రసవమయ్యే వరకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కష్టతరమైనటువంటి గర్భిణీలను గుర్తించి 108 వాహనాన్ని ఉపయోగించుకొని సరైన సమయంలో చికిత్సలు అందేటట్లు చూడాలని సిబ్బందికి ఆదేశించినారు. పలు గ్రామాల నుండి వచ్చిన 32 గర్భిని స్త్రీలకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ హేమలత, డాక్టర్.అబ్దుల్ హమీద్, ఎంపిహెచ్ఓ వెంకట రమణ, హాస్పిటల్ నర్సులు నిర్మల రాణి, శంషాద్ బాను, సామజిక ఆరోగ్య అధికారులు నమ్రత, రాధమ్మ, ఆశా కార్యకర్తలు, ప్రోజేక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వేలను క్షేత్రస్థాయిలో చేపట్టాలి

**విశాలాంధ్ర – సి.బెళగల్:** మండలంలో చేపట్టిన భూ సర్వేలను క్షేత్ర స్థాయిలో చేపట్టాలని తహసీల్దార్ పురుషోత్తముడు సంబందిత అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ నాగభూషణం అధ్యక్షతన విఆర్ఓలు, గ్రామ సర్వేయర్లతో సమీక్షించి తహశీల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ భూ సర్వేలు చేసేటప్పుడు రైతులకు ముందుగా సమాచారం ఇవ్వాలని ఆ వెంటనే ఆ భూమిలో సంబందించిన రైతులతో ఛాయా చిత్రాలను భద్రపరచుకోవాలని అన్నారు. ప్రతి రైతు భూ సర్వేల కొరకు వచ్చే అధికారులకు సహకరించేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పురుషోత్తంతోపాటు సర్వేయర్ నాగభూషణం ఆయా గ్రామాల వీఆర్వోలు, సర్వేయర్లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవనూరు, కలుగొట్ల గ్రామాలలోపొలం పిలుస్తుంది కార్యక్రమం

**విశాలాంధ్ర– కోవెలకుంట్ల:** మండల పరిధిలోని రేవనూరు, కలుగోట్ల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఏవో నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ పంటల్లో వస్తున్న దిగుబడి, మార్కెట్ రేట్లు గురించి చర్చించమైంది. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డిజిటల్ అగ్రికల్చర్ లో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలోని రైతులందరికీ అగ్రీ స్టాక్ ప్రాజెక్టు కింద ఫార్మర్స్ రిజిస్ట్రీ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా రైతులను నమోదు చేయడం జరుగుతున్నది ఆయన అన్నారు. అంతేకాకుండా రాబోయే కాలంలో వ్యవసాయం సంక్షేమ, అభివృద్ధి పథకాలు రూపకల్పన చేయుటకు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించుటకు, డిజిటల్ క్రాప్ సర్వే చేయుటకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడినదితెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు అర్హత సాధించాలంటే తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలెను ఆయన అన్నారు. అంతేకాకుండా రైతులు వారి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయినా మొబైల్ నెంబర్ ద్వారా మీ రైతు సేవ కేంద్రం సందర్శించి నమోదు చేసుకోవాల్సిందిగా మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులకు తెలిపారు. ఫార్మర రిజిస్ట్రీ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా రైతులకు 11 సంఖ్యల ఫార్మర్స్ ఐడి (గుర్తింపు సంఖ్య) ఇవ్వబడును. గుర్తింపు సంఖ్య రాబోయే కాలంలో రైతులందరూ తప్పనిసరిగా కలిగి ఉండవలెను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయిలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అమ్మవారికి చీరసారె సమర్పణ

**విశాలాంధ్ర – కోడుమూరు:** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి తిరణాల మహోత్సవాలను పురస్కరించుకొని కోడుమూరు మండల టిడిపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతులమీదుగా అమ్మవారికి చీరసారె సమర్పించారు. మంగళవారం కోడుమూరు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఎమ్మెల్యే బొగుల దస్తగిరి చేతుల మీదుగా నిర్వహించిన పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది. ముందుగా ఉదయం కర్నూలు నుంచి కోడుమూరు చేరుకున్న ఎమ్మెల్యేకు పట్టణంలోని స్థానిక బృందావన్ హెూటల్ వద్ద స్థానిక టిడిపి శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి మహిళలు కలశాలు, పూలు పండ్లు,చీర సారే చేత పట్టుకొని ఎమ్మెల్యే, టిడిపి నాయకులు పట్టణ పురవీధుల గుండా మేళతాళాలు, డప్పు చప్పుళ్ళతో శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా బయలు దేరారు.ఆ లయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీనివాస వర్మ, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మ వారికి ఎమ్మెల్యే దస్తగిరి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటగార దేవాంగ దైవాచార సంఘం సభ్యులు కావ నాగరాజు, కావ శేఖర్, కావమల్లి, రాఘవేంద్ర, గజేంద్ర, సుధాకర్, నితిన్, టిడిపి నాయకులు రవి గౌడ్, బడేసాగౌడ్, కృష్ణాపురం శంకరరెడ్డి, గోపాల్ నాయుడు, ఎ రాముడు, డీలర్ నారాయణ, బిటిష్ రాముడు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం: పాణ్యం

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం- ఎమ్మెల్యే

**విశాలాంధ్ర -గడివేముల :** మా ప్రభుత్వం రైతు పక్షపతి ప్రభుత్వం అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గడివేములలో మంగళవారం నాడు దాదాపు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన రెండు రైతు సేవా కేంద్రాలు, ఒకటి సచివాలయం భవనాలను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతులకు ఎన్నో నూతన పథకాలను తీసుకొచ్చామని, ప్రతి రైతు పండించిన పంటను ప్రభుత్వం మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ఆమె అన్నారు. డబ్బులు కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఆమె అన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

**గౌరు చరితారెడ్డి:** మండల కేంద్రమైన గడివేములలో మంగళవారం నాడు కందుల కొనుగోలు కేంద్రాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రంలో కందులు వేసి మద్దతు ధర తీసుకోవాలని ఆమె అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, సీతారామి రెడ్డి, గడివేముల మాజీ సర్పంచ్ జమాల్ బాష, పంట రామచంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రఫిక్, ఒడ్డు లక్ష్మీదేవి, బొల్లవరం సుభద్రమ్మ పాల్గొన్నారు.

## రైతుసేవా కేంద్రాల వినియోగించుకోండి

**విశాలాంధ్ర – కొత్తపల్లి:** రైతులకు వ్యవసాయ పరమైన సేవలు అందించేందుకు గానూ గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతుసేవా కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఈ మేరకు మండలంలోని ఎదురుపాడు, దుద్యాల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు సేవా కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజా సమస్యలను గ్రామంలో పరిష్కరించేందుకు సచివాలయాలు, రైతులకు పంటల సాగులో సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, పాడి పశువులకు మందులు, రైతు సేవ కేంద్రాలు దోహద పడతాయన్నారు. కొక్కెరంచ, ఎదురుపాడు, జడ్డువారిపల్లె గ్రామాలకు నూతన ఎత్తిపోతల పథకం, విద్యుత్ లోఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. సిద్దాపురం చెరువునుంచి శివభాష్యం సాగర్ ప్రాజెక్టుకు నీటిసఫరా కోసం కనెక్టింగ్ కాల్వ ఏర్పాటు చేసి కొత్తపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు షేక్ నాజియా, చందమాల శోభలత, ఎంపీపీ కుసుమలత, జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు సింగారం వెంకటరమణ (రంగ), జయమ్మ, పీఆర్ డీఈ ధనిబాబు, ఏడీఏ ఆంజనేయ, ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణ పాల్గొన్నారు

## పదో తరగతి బాలిక ఎన్.మతీనాకు అభినందనలు

**విశాలాంధ్ర – కర్నూల్ ఎడ్యుకేషన్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ వెలువరిస్తున్న మనబడి మాసపత్రికలో కర్నూలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ)కు చెందిన 10వ తరగతి బాలిక ఎన్.మతీనా కవిత ప్రచురితమవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సామెల్ పాల్ అభినందనలు తెలిపారు. ఉర్దూ మాధ్యమానికి సంబంధించిన ఉన్నత పాఠశాలలో రెండో మధ్యమంగా తెలుగు చదివి తెలుగు భాషా సాహిత్యాలలో ప్రతిభ కనబరచడం విశేషం. ఇందుకు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అభినందిస్తున్నాను. ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన పత్రిక మనబడిలో మరిన్ని రచనలు రావాలని ఆకాంక్షించారు.

## తప్పనిసరిగా గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**విశాలాంధ్ర– పత్తికొండ:** మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో పట్టా పొలం ఉన్న రైతులు గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు తెలిపారు. మంగళవారం మండలంలోని పందికోన, దూదేకొండ, పులికొండ, దేవనబండ, జూటూరు గ్రామాలలో రైతులను కలుసుకుని గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ తో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనికోడ్ యు సి ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల ప్రకారంగా 15,195 మంది రైతులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.ఫిబ్రవరి 25 లోపల అందరూ రైతులు యూనిక్ ఐడి కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉందని, గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## 23న కర్నూలులో రాయలసీమ మాలల యుద్ధం

**విశాలాంధ్ర – పాములపాడు :** ఈ నెల 23న కర్నూలులో జరిగే రాయలసీమ మాలల మహా గర్జన సభను విజయవంతం చేయాలని అధ్యక్షులు అంకన్న ఆధ్వర్యంల నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి కలబండి నాగరాజు, మండల అధ్యక్షుడు జాన్ బాబులు కోరారు. మంగళవారం మండలంలోని, ఇస్కాల, లింగాల, రుద్రవరం, ఎర్రగూడూరు గ్రామాలలో పర్యటించి మాలల సమావేశపరిచి కరపత్రములను విడుదల చేశారు. ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ సభను విజయవంతం చేసేందుకు మాలల పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలోని, ఎస్టిబిసి కాలేజీ గ్రౌండ్ లో ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హలో మాల చలో కర్నూలు నినాదంతో మాలల యుద్ధగర్జన మహాసభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న మాల ప్రజలు, మేధావులు, కళాకారులు, ఉద్యమ నేతలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఎర్రగుడూరు, ఇస్కాల, తన రుద్రవరం గ్రామాల మాల మహానాడు నాయకులు వెంకటేశ్వర్లు విశ్వనాథ్ రాజన్న జి.చంద్రబాబు, ఎస్.ప్రసాద్, ఎ.పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పకుండా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**విశాలాంధ్ర – సి.బెళగల్:** గ్రామంలో సొంత భూమి కలిగి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండల పరిధిలోని చింతామనుపల్లె, మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని నిర్వహించి, వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమం ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ శాఖ శ్రీకారం చుట్టిందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది .ప్రతి రైతు గ్రామంలో సొంత భూమి కలిగి ఉన్న రైతులు యజమానులు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని ప్రతి రైతుకు ఈ జారీ చేసే యూనిట్ ఐడి 11 అంకెలతో కూడిన ఒక యూనిట్ ఐడి వస్తుంది. ఈ ఐడి పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు, రుణాలు, పంట బీమా, నష్టపరిహారం వంటి పథకాలను అనుసంధానం చేస్తారు. ప్రతి ఒక్క రైతు, రైతు రిజిస్ట్రీ చేయించుకోవాలి అని తమ గ్రామంలోనిరైతు సేవ కేంద్రం ఇన్చార్జిని సంప్రదించి పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి హిమబిందు, విఎఏలు, ఆసిఫ్, ప్రవీణ్ ఎంపీఈ ఓ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి : పాణ్యం

**విశాలాంధ్ర -గడివేముల:** హర్ ఘర్ పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి విద్యుత్ చార్జీలు పెంచకుండా విద్యుత్ మిగిలేటట్లు చేసే పథకం హర్ ఘర్ అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన గడివేములలో ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌడ చరిత రెడ్డి పాల్గొన్నారు. మండలం లోని అన్ని శాఖల అధికారులు మండలంలోని సమస్యలపై నివేదికలు ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ముఖ్యంగా వేసవికాలం వస్తుండడంతో ఓండుట్ల, పైబోగుల గ్రామాల్లో తాగునీటి యద్దడి రాకుండా అధికారులు చూడాలన్నారు. అన్ని గ్రామాల్లో చేతిపంపులు మోటర్లని రిపేరి చేయించి సిద్ధంగా ఉంచాలన్నారు. మండలంలోని కొరపుల్లూరు గ్రామంలో భూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని రీసర్వే చేసేటప్పుడు రైతులకు ముందే సమాచారం అందించి, రీ సర్వే చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిజమైన రైతులకు వారి పొలాలకు పట్టాదారు పాసు పుస్తకాలలో నమోదు చేసి ఇవ్వాలని ఆమె అన్నారు. మిగిలిన భూమి ఉంటే భూమిలేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో గడివేముల మండలంలో అవినీతి జరిగిందని ప్రజా ప్రతి నిధులు తెలియజేశారని వీటి కోసం మండలంలో ప్రత్యేక కమిటీ వేయించి ఉపాధి హామీపై న్యాయ విచారణ జరిపించి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. వీటన్నిటిపై అధికారులు నివేదికలు తయారు చేయాలని, కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఇచ్చే ప్రతి పథకాన్ని అర్హులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగమద్దమ్మ, జెడ్పిటిసి ఆర్ బి చంద్రశేఖర్ రెడ్డి,తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా,ఈఓఆర్డి మహీదారరెడ్డి, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అహెూబిల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సినీ హీరో

**విశాలాంధ్ర – ఆళ్లగడ్డ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిల లక్ష్మీ నరసింహ స్వామిని మంగళవారం సినీ హీరో సాయి ధరమ్ తేజ్ దర్శించుకున్నారు. సాయి ధరమ్ తేజ్ అహెూబిలం రాగానే జనసేన పార్టీ సమన్వయ కర్త మైలేరి మల్లయ్య, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎగువ అహెూబిలం చేరుకున్న ఆయన స్వయంభూగా వెలసిన నరసింహ స్వామిని, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దిగువ అహెూబిలంలో కొలువుదీరిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో హీరో సాయి ధరమ్ తేజ్ ను ఆలయ ప్రధానార్చకులు కిడాంబీ వేణుగోపాల ఆచార్యులు వేద మంత్రాలతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నవ నరసింహ క్షేత్రాల చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ ఆరోజు నేను హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం వల్లనే నేను ఈరోజు బ్రతికి ఉన్నానన్నారు. అందువల్ల రోడ్లపై మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రస్తుతం సంబరాల్లో ఏటిగడ్డ అనే సినిమాలో నటిస్తున్నానన్నారు. పవన్ కళ్యాణ్ అంటే అభిమానం ఉంది కదా, భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సినిమాలే జీవితమని, రాజకీయాలకు వచ్చే అవకాశం లేదన్నారు. నేను ఈ రోజు గురించి మాట్లాడుతున్నాను కానీ రేపటి గురించి ఎలా మాట్లాడగలను అని ఆయన సమాధానం ఇచ్చారు. కాగా అహెూబిలానికి సినీ హీరో సాయి ధరమ్ తేజ్ రావడంతో జనసేన కార్యకర్తలు, అభిమానులు అహెూబిలానికి భారీగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.